గౌరవనీయ న్యాయమూర్తి రమేష్ రంగనాథన్ సివిల్ రివిజన్ పిటిషన్ నెంబరు.30/2015

ఉత్తర్వు:

ఏడవ అదనపు జిల్లాన్యాయమూర్తి,చిత్తూరు, యొక్క ఎ.ఎస్.నెం.134/2005 లోని ఐ.ఎ.నెంబరు.99/2011 లో తేది.27-10-2014న జారీ చేసిన ఉత్తర్వుకు వ్యతిరేకంగా ఈ రివిజన్ దాఖలైనది.

ప్రస్తుత పిటిషనర్లు, ఒ.ఎస్.నెం.292/2000 నందు, మరియు ప్రతివాదులు ఎ.ఎస్.నెంబరు.134/2005లో అప్పీలుదారులు. హక్కు ప్రకటనను మరియు దావా షెడ్యూలు ఆస్థి స్వాధీనము అందచేయుట కొరకు, ప్రతివాది-వాది ద్వారా ఒ.ఎస్.నెం.292/2000 దాఖలు చేయబడినది. తేది.22-07-2005 ఉత్తర్వు ద్వారా పేర్కొన్న దావా నిర్ణయించబడింది దాని వలన వ్యధితులైన ప్రస్తుత పిటిషనర్లు ఎ.ఎస్.నెంబరు.134/2005ను దాఖలు చేసినారు.అప్పీలు కోర్టులో వ్యాజ్యం పెండింగులో ఉండగా, పిటిషనర్లు 2011లో (అప్పీలు వేసిన ఆరు సంవత్సరముల తర్వాత, మరియు 11 సంవత్సరము దావా వేసిన తర్వాత) షెడ్యూల్ ఆస్థిని పరిశీలించడానికి అడ్వకేట్ కమీషనర్ ను నియమించుటకు, మరియు భౌతిక లక్షణాలను గుర్తించుటకు ప్రస్తుత దరఖాస్తును వేసినారు.

ప్రతివాది, 18-04-2000లో దావా వేసియున్నాదని, 22-07-2005న దావా నిర్ణయించబడినది, అప్పీలు వేసిన ఆరు సంవత్సరముల తరువాత ప్రస్తుత దరఖాస్తు దాఖలైనదనియు, క్రింది కోర్టులో దావా ఆస్థి యొక్క గుర్తింపును వివాద పర్చినారనునది, దాని కొరకు అడ్వకేట్ కమిషనరు అవసరమని పిటిషనర్లు యొక్క ఒకే ఆధారముపై వారు వాదించినట్లు పున: పరిశీలనలో ఉన్న కింది కోర్టు ఉత్తర్వులో అభిప్రాయపడినది

దావాలో చూపిన సరిహద్దులు సరిగానే ఉన్నట్లుగా డి.డబ్ల్యు-1 (ప్రస్తుత మూడవ పిటిషనరు) అంగీకరించినట్లు, విచారణ కోర్టు గుర్తించి నందు వలన, పున: పరిశీలనలో ఉన్న ఉత్తర్వులో, ఈ వాదనల తిరస్కరణ అవసరమైదని అప్పీలు కోర్టు అభిప్రాయపడినది; దావా ఆస్తి స్థానికతకు దాని సరిహద్దులు

సంబంధించి ఏ వివాదము లేదని విచారణ కోర్టు గమనించినది, ఇది ఇలా ఉండగా, క్రింది కోర్టులో దావా ఆస్తి యొక్క గుర్తింపు వివాదంలో ఉన్నట్లు, అప్పీలు తేది నుండి ఆరు సంవత్సరములు గడిచిన తరువాత, పిటిషనరు చెప్పజాలరు; సాక్ష్యము సేకరణ కొరకు అడ్వకేట్ కమిషనరు నియామకం కక్షిదారునిచే కోరబడరాదు, మరీ ప్రత్యేకంగా అప్పీలు వేసిన ఆరు సంవత్సరములతర్వాత, మరియు అడ్వకేట్ కమిషనరు నియామకము కొరకు దరఖాస్తు, యోగ్యతలు లేనిదిగా ఉంది.

సాక్ష్యము సేకరించుటకు పిటిషనరు కోరుచున్నాడను కారణము మీద దరఖాస్తునుతిరస్కరించుటలో క్రింది కోర్టు పొరపడిందని; దావా షెడ్యూలు ఆస్థిలో ఒక బోరు బావి మరియు ఒక నీటి–షెడ్డు కలవని; ఈ వివరములను పరిశీలించుటకొరకు, అడ్వకేట్ కమిషనరు నియామకము కొరకు ఒక మనవి చేయబడినదని; అప్పీలు వేసిన ఆరు సంవత్సరముల తరువాత దరఖాస్తు చేయబడినదను కారణము పై , సి.పి.సి., ఆర్డర్ 26, రూల్–9 క్రింద అడ్వకేట్ కమిషనరు నియమించుట నుండి నిషేదింప జాలదని, పిటిషనరు యొక్క ప్రాజ్ఞులు న్యాయవాది శ్రీ ఎల్.జె.,వీరారెడ్డి ఈ కోర్టు సమక్షమున వాదన చేసెను.

దావా షెడ్యూలు ఆస్తి యొక్క సరిహద్దులు సరిగానే ఉన్నట్లు, ప్రస్తుత మూడవ పిటిషనరు అంగీకరించిన స్పష్టతలో, మరియు 2000లో దావాను దాఖలు చేసిన పదకొండు సంవత్సరముల తరువాత, మరియు 2005లో అప్పీలు వేసిన ఆరు సంవత్సరములతరువాత అడ్వకేట్ కమిషనరు నియామకమునను దరఖాస్తు వేసియుండుట వలన సాక్ష్యము సేకరణ కొరకు అడ్వకేట్ కమిషనరు నియామకం కోరబడుతున్నదని పేర్కొనుచూ,అడ్వకేట్ కమిషనరు నియామకం కొరకు క్రింది కోర్టు అభ్యర్థన సరిగానే తిరస్కరించినది.

ఆస్తి హక్కు ప్రకటన మరియు స్వాధీనము అందచేయుటకు దావాలో, మిళితమైయుండు అంశము దావా షెడ్యూలు ఆస్తిలో హక్కు కల్గియున్నాడా లేదా మరియు స్వాధీనము అందచేయబడుటకు అర్హుడేనా కాదా, అనునవి ఉండుట వలన, బోరుబావి మరియు నీళ్ల షెడ్డు అనునది ఉన్నవాలేవా అని పరీక్షించుట కొరకు దరఖాస్తు వేయబడినదని, పిటిషనరు యొక్క ప్రాజ్ఞులు న్యాయవాది శ్రీ. ఎల్. జె. వీరారెడ్డి వాదన స్వీకరించుటకు యోగ్యత లేదు.

బోరు బావి లేక నీళ్ల షెడ్లు ఉండుట లేక లేకుండుట యొక్క అవసరం లేనే లేదు.

భారత రాజ్యాంగము, ఆర్టికల్ 227 క్రింద, ఈ కోర్టు వినియోగించు అధికార పరిధి పర్యవేక్షణ మరియు అప్పీలెట్ కాదు మరియు పిటిషనరుకు స్పష్టమైన చట్ట వ్యతిరేక లేక గణనీయమైన అన్యాయము కల్గితే తప్ప ఎటువంటి జోక్యమునకుపిలుపు నివ్వదు. క్రింది కోర్టు యొక్క ఉత్తర్వు ఎటువంటి స్పష్టమైన చట్ట వ్యతిరేకతను నుండి, బాధింపబడుట గాని లేక దాని వలన కల్గిన అన్యాయము వలన పిటిషనరు బాధింపబడెనని చెప్పజాలము.

సివిల్ రివిజన్ పిటిషనర్ విఫలమౌతున్నది మరియు ఆ ప్రకారంగా కొట్టివేయబడినది.పెండింగ్ లో ఉన్న ఇతర పిటిషన్లు ఏదైనా ఉంటే కొట్టివేయబడినవి.

-------------రమేష్ రంగనాథన్, న్యాయమూర్తి

తేదీ: 30.01.2015
యు ఎస్ డి